మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పల్లా పరామర్శ

జనగామ రూరల్/బచ్చన్నపేట, అక్టోబర్ 19: మృతుల కుటుంబాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. జనగామ మండలం గానుగుపహాడ్‌కు చెందిన జర్నలిస్టు దండిగ భాస్కర్ తల్లి సుజాత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. శనివారం దశదిన కర్మ ఉండగా చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. బచ్చన్నపేట మండలం వీఎస్సార్‌నగర్ నివాసి, నక్కపిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ నేత కాలియ చిట్టిబాబు సతీమణి శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా చిత్రపటానికి ఎమ్మెల్యే పల్లా పూలమాల వేసి నివాళులు అర్పించారు. లక్ష్మాపూర్, కట్కూర్‌లో మృతిచెందిన బాధిత కుటుంబాలను సైతం పరామర్శించారు. ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణం రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కనకయ్య, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మల్లారెడ్డి, కోనేటి స్వామి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, తిరుపతిగౌడ్, రాజు గౌడ్, ఆజీం, హరిప్రసాద్ పాల్గొన్నారు.

వీఎస్సార్ నగర్‌లో చిట్టిబాబు చిత్రపటం వద్ద ఎమ్మెల్యే పల్లా నివాళులు

క్షుద్రపూజలపై కాలనీవాసుల ఆందోళన

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 19 : క్షుద్రపూజలతో ఇప్పటికే ఎనిమిది మృతిచెందారని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్న ఘటన స్థానికంగా నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. డివిజన్ కేంద్రంలోని తిరుమలనాథకాలనీ 5వ వార్డుకు చెందిన గుగులోత్ రమేశ్ 12 ఏళ్ల క్రితం తన ఇంటిని వదిలి రఘునాథపల్లి మండలం చర్ల తండాలో ఉంటున్నాడు. నాటి నుంచి ఆ ఇల్లు ఖాళీగా ఉండడంతో అటు వైపు ఎవరూ వెళ్లడం లేదు. పక్షం రోజుల్లో ఆ గది చుట్టుపక్కల వారు ముగ్గురు మంగళవారం మృతిచెందగా, పక్క వార్డులో మరో ఐదుగురు ఆదివారం మరణించారు. వీరంతా గుండెపోటుతో చనిపోయినట్లు వైద్యులు చెప్పారని కాలనీవాసులు తెలిపారు. కాగా శుక్రవారం పక్కింటి వ్యక్తి గదిలోకి చూడగా పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, కోడి, మద్యంబాటిళ్లు కనిపించగా క్షుద్ర పూజలు చేస్తున్నారని కాలనీ వాసులు చర్చించుకుంటున్నారు. 15 ఏళ్ల క్రితం ఇలాగే జరిగిందని, నాడు వన భోజనాలకు వెళ్లామని తెలిపారు. కాగా కాలనీవాసులు యజమానిని పిలిపించి పోలీసులకు సమాచారం అందించారు. మంత్రాలు, క్షుద్ర పూజలు లేవని సీఐ జీ వేణు అన్నారు. గదిని శుభ్రం చేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఇంటి యజమానికి సీఐ సూచించగా, వార్డు మాజీ సభ్యుడు కొలిపాక వేణు పంచాయతీ సిబ్బందితో గదిని శుభ్రం చేయించాడు.

క్షుద్ర పూజల ఆనవాళ్లున్న గదిని చూపుతున్న కాలనీవాసులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా నా క్లయింటు M/s Shriram Finance Ltd. Thirumalagiri Branch వారు ఇచ్చిన బోగొట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిష్టరు తనఖా చేయించుకొని శ్రీ/శ్రీమతి భాషిపాక రేణుక, భర్త: భాస్కర్ గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు కావున సదరు వ్యవహారముకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు, ఛార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్ కోర్టు వివాదము తదితర అభ్యంతరములు ఉన్నయెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్-రిజిస్ట్రార్ జనగాం వారి జ్యూరిస్ డిక్షను లోనూ, జిల్లా పరిషత్ జనగాం, మండల పరిషత్ దేవరుప్పుల, గ్రామపంచాయితీ బోర్డు కదవెండి, కదవెండి గ్రామ శివారులో గల ఇల్లు ఇంటి నెంబర్ 4-1A2 గా నమోదైయున్నట్టి ఇంటి విస్తీర్ణము 267.0 చ.గ.లు, సరియగు 223.24 చ.మీ.లలో ఏ.సీ.సీ కట్టుబడి విస్తీర్ణము 100.00 చ.అ.లు, నిర్మించబడినట్టి ఇల్లు రెసిడెన్సియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగియున్నది.
హద్దులు: ఉత్తరము: చింత గట్టయ్య గారి ఇల్లు, దక్షణము: బెజగం ఎల్లయ్య గారి ఇల్లు, తూర్పు: చింత రాములు గారి ఇల్లు, పడమర: 12 అడుగుల సి.సి.రోడ్డు.

సం/- నల్లెల్ల సురేందర్, న్యాయవాది
ఇంటి నం.1-8-489, హరిత రెసిడెన్సీ,
బాలసముద్రం, హనుమకొండ,
ఫోన్ నెం.9849365117

'రైతు భరోసా' కోసం పోరాడుతాం

- రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- వడ్లకొండ, బొమ్మకూరు, కొడవటూరు, అబ్దుల్‌నాగారంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జనగామ రూరల్/ నర్మెట/ బచ్చన్నపేట / తరిగొప్పుల, అక్టోబర్ 19: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి అసంపూర్తిగా చేసిందని, ఇప్పటికే రైతు భరోసా డబ్బులు వేయకుండా కాలయాపన చేస్తోందని, రైతుల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం జనగామ మండలం వడ్లకొండ, నర్మెట మండలం బొమ్మకూర్, బచ్చన్నపేట మండలం కొడవటూరు, తరిగొప్పుల మండలం అబ్దుల్‌నాగారంలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్లకొండ అంటేనే వడ్లు ఎక్కువ పండించే గ్రామమని పేరులోనే ఉందన్నారు. రైతులు ధాన్యాన్ని కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, రవాణా సక్రమంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామానికి గోదావరి జలాలు విడుదల చేయాలని, లింక్ రోడ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. అడిషనల్ డీఆర్డీవో బోనగిరి శ్రీనివాస్, ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్లు గాడిపల్లి ప్రేమలతారెడ్డి, బాల్దె సిద్ధిలింగం, ఏడీఏ బీనా, డీపీఎం సమ్మక్క, ఏపీఎం ఇందిర, కృష్ణవేణి, సీసీలు శ్రీను, శంకర్, స్వప్న, మాజీ సర్పంచులు బోల్లం శారద, దండెబోయిన సత్యనారయణ, పంచాయతీ కార్యదర్శి మనోహరస్వామి పాల్గొన్నారు. బొమ్మకూర్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దామన్నారు. నీలిమా ఆస్పత్రిలో జనగామ నియోజకవర్గ ప్రజలకు ఏ పార్టీ అని చూడకుండా ఉచిత వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిందన్నారు. కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని, అదేవిధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తూ రైతులకు త్వరగా ఖాతాల్లోకి డబ్బులు పడేలా చేయాలన్నారు. చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత, డీపీఎం సునిత, తహసీల్దార్ కేవీ రామానుజాచారి, ఎంపీడీవో అరవింద్, ఏపీఎం మాదారపు రవి, చేర్యాల మార్కెట్ డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగరావు, మాజీ జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్‌నాయక్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, బీఆర్ఎస్ నాయకులు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, నీరేటి సుధాకర్, రామిని శివరాజ్, పగడాల నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, వలబోజు శ్రీనివాస్, భూక్య జయరాంనాయక్, పరీదుల యాదగిరి, ప్రజ్ఞాపురం శ్రీధర్ పాల్గొన్నారు.

కొడవటూరులో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఎంత చేసినా తక్కువేనని, రైతుకు దక్కుతున్న గౌరవాన్ని అలాగే కొనసాగించాలన్నారు. చేర్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేతా వెంకటాచారి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, బీఆర్ఎస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోడిగం చెంద్రారెడ్డి, నూకల బాల్‌రెడ్డి, బాల్నె సిద్ధిలింగం, గద్దల నర్సింగరావు, శారద, ప్రేమలతారెడ్డి, మజీద్, కృష్ణం రాజు, అనిల్‌రెడ్డి, మల్లారెడ్డి, మసూద్, రవీందర్‌రెడ్డి, బాల రాజు, కరుణాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, హరీశ్, తిరుపతిరెడ్డి, నీల రమేశ్, మహిపాల్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, జంగిటి విద్యానాథ్, ప్రతాప్‌రెడ్డి, బాలచందర్, కృష్ణ, భాస్కర్, ఆజీం, ఎల్లయ్య, గోవర్ధన్‌రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

అబ్దుల్‌నాగారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగల్లా వచ్చి కొబ్బరికాయ కొట్టి వెళ్లిపోయారంటూ ఎమ్మెల్యే పల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి జగన్ మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, జొన్నగోని సుదర్శన్ గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, దామెర ప్రభుదాస్, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ఏడేల్లి శ్రీనివాస్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, వంగ రామరాజు, అంకం రాజరాం, బెల్లం రాజు, తుపాకుల సత్తయ్య, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మాల్యాల సుధీర్, టోని పాల్గొన్నారు.

జనగామ రూరల్: వడ్లకొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బొమ్మకూర్‌లో ఉద్రిక్తత

నర్మెట మండలం బొమ్మకూర్ ఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ మండల నాయకులు, మరోవైపు జనగామ ఎమ్మెల్యే పల్లా హాజరుకాగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని అందరం కలిసి పనిచేయాలని సర్దిచెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నర్మెట సీఐ కె.అబ్బయ్య, నర్మెట, బచ్చన్నపేట ఎస్సైలు నైనాల నాగేశ్, హామీద్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ధాన్యం కొనుగోలుకు రూ.25వేల కోట్లు

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- నమిలిగొండ, తిమ్మంపేట, కంచనపల్లిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్/ జఫర్‌గఢ్/ రఘునాథపల్లి/చిల్పూరు, అక్టోబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు రూ.25వేల కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం స్టేషన్ ఘన్‌పూర్ మండలం నమిలిగొండ, జఫర్‌గఢ్ మండలం తిమ్మంపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో, రఘునాథపల్లి మండలం కంచనపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చిల్పూర్ మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో ఐకేపీ కొనుగోలు కేంద్రం, చిల్పూరు మండలం రాజవరం గ్రామ శివారులోని సిరికాటన్ ఇండస్ట్రీలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులతోపాటు నిర్వాహకులు కూడా ఆర్థికంగా లబ్ధిపొందుతున్నారని తెలిపారు. గత సీజన్‌లో ఇక్కడ కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించిన మహిళా సంఘం సభ్యులు రూ.2లక్షల 92వేల కమిషన్ పొందారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నరకాలకు రూ.2,320తో పాటు రూ.500బోనస్ ఇస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రతి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులను అమ్మితే గిట్టుబాటు ధర, బోనస్ నష్టపోతారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మిన వారం రోజుల్లోనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నట్లు చెప్పారు. 23లక్షల మంది రైతులకు రూ.18వేల కోట్లు రుణ మాఫీ చేశామని, చిన్న చిన్న కారణాలతో రూ.2లక్షల వరకు రుణ మాఫీ కానివారికి దీపావళి వరకు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంకా 3లక్షల మందికి రుణమాఫీ కాలేదని, వారి కూడా రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదాయం సర్దుబాటు కాక పథకాల అమలు కొంత ఆలస్యమవుతోందని కడియం అన్నారు. ఆర్డీవో డీఎస్ వెంకన్న అధ్యక్షత వహించగా డీఆర్‌డీవో పీడీ వసంత, డీఎస్‌వో సరస్వతి, మార్కెట్ డీఎం యసిరాం, డీపీఎం సమ్మక్క, ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యారెడ్డి, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్, ఆర్ఐ రవీందర్, ఏపీఎం కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి జేసుమని, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, ఏఈవో ఆర్.ప్రతిభ, మాజీ సర్పంచ్ ఉప్పలస్వామి, మాజీ ఎంపీటీసీ రజాక్ యాదవ్, పురమాని ఐలోని, డైరెక్టర్లు గోళి శ్రీనివాస్, కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శిరీశ్‌రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, నగరబోయిన శ్రీరాములు పాల్గొన్నారు.

తిమ్మంపేటలో ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ గత యాసంగిలో ధాన్యం కొనుగోలు సందర్భంగా జిల్లాలోని ఐకేపీ సెంటర్లకు రూ.2కోట్ల 14 లక్షల కమీషన్ రాగా, తిమ్మంపేట సెంటర్‌కు రూ. ఒక లక్షా 20 వేలు కమీషన్ వచ్చిందని చెప్పారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాళ్‌కు రూ.500 బోనస్, మహిళా సంఘాలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని ఈ ఏడాది డిసెంబర్ 9లోగా నెరవేర్చనున్నట్లు పేర్కొన్నారు. జఫర్‌గఢ్ మండలంలో ఐకేపీ పనితీరు బాగా లేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. అవినీతి జరిగినట్లు ఇటీవల నిర్వహించిన సమీక్షలో తెలిసిందని, రానున్న రోజుల్లో మహిళా సంఘాల్లో తప్పులు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, డీఆర్‌డీవో వసంత, తహసీల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, మాజీ జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, మహిళా సంఘాల అధ్యక్షురాలు రేష్మ పాల్గొన్నారు.

కంచనపల్లిలో ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ధాన్యం కొన్నాక రైతులకు చెల్లించేందుకు తెలంగాణ రాష్ట్ర సివిల్‌సప్లై కార్పొరేషన్ రూ.25వేల కోట్లు బ్యాంకు రుణాలను తీసుకుందని చెప్పారు. రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. లబ్ధిపొందిన రైతులు కూడా అక్కడక్కడ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడం బాధ కలిగిస్తోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అప్పులు తెచ్చి అయినా పంట రుణమాఫీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3,500 రాబోతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం జీవో రాగానే లబ్ధిదారులకు అందజేస్తామని పేర్కొన్నారు. రఘునాథపల్లి నుంచి కంచనపల్లి వరకు డబుల్ రోడ్డు చేయాలని ఆర్ అండ్ బీకి ప్రతిపాదన అందించినట్లు చెప్పారు. కంచనపల్లిలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని హెల్త్ మినిస్టర్‌ను కలిసి కోరామని, త్వరలోనే ప్రైమరీ హెల్త్ సెంటర్ మంజూరు కాబోతోందని తెలియజేశారు. కంచనపల్లితోపాటు చుట్టుపక్కల గ్రామాలను సైతం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, వైస్ చైర్మన్ మూడు ధర్మ, డీసీఏ రాజేందర్‌రెడ్డి, డీఏఓ రామారావునాయక్, తహసీల్దార్ మోహ్సిన్, ఏఓ కాకి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, మారుజోడు రాంబాబు, బొల్లం అజయ్, లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, గంగిడి నర్సింహారెడ్డి, లోనే శ్రవణ్ పాల్గొన్నారు.

రాజవరంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు 8శాతం మించని తేమతో పత్తి తెచ్చి క్వింటాకు రూ.7,521 ధర పొందాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జులుకుట్ల లావణ్య శిరీశ్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, జనగామ డీఆర్డీవో వసంత, తహసీల్దార్ సరస్వతి, ఎమ్మార్వై శ్రీనివాస్, ఎంపీవో మధుసూదనాచారి, జేడీఏ వసంత సుగుణ, డీఎం హాథిరామ్, మండల స్పెషల్ ఆఫీసర్ మాధవీలత, ఏవో నజీరుద్దీన్, ఏపీఎం రమేశ్, మార్కెట్ డైరెక్టర్లు మాదిశెట్టి యశ్వత్‌రెడ్డి, పెరాల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీద సురేశ్, మారపల్లి శ్యామ్‌కుమార్‌రెడ్డి, మల్లారెడ్డి, రంజిత్‌రెడ్డి, దామోదార్, మాజీ సర్పంచులు రవీందర్, సమ్మయ్య, స్వప్నా వెంకటేశ్ పాల్గొన్నారు. చిల్పూరులో కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ బొమ్మిశెట్టి బాలరాజు, ఎండీ షకీల్‌పాషా పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్: నమిలిగొండలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

ఏవోకు డీలర్ల సత్కారం

దేవరుప్పుల, అక్టోబర్ 19: మండల వ్యవసాయ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బజ్జూరి దివ్యను శనివారం కలిసిన మండల ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏవోను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డీలర్లు నడిదె సీతారాంరెడ్డి, బండూరు ఉమేశ్, బెలిదె రాంనారాయణ, వేల్పుల చంద్రప్రకాశ్, కొడగాని నర్సింగరావు, ఉప్పుల ఉమేశ్, పాము శ్రీధర్, పెండెం ప్రభాకర్, చిర్ర రాజు, బిట్ల వేణు, ఆగ్రోస్ డీలర్ ఎల్లబోయిన గిరియాదవ్ ఉన్నారు.

ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

దేవరుప్పుల మండల ఫెర్టిలైజర్స్, సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం మండల కేంద్రంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్షుడిగా నడిదె సీతారాంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బండూరు ఉమేశ్, ప్రధాన కార్యదర్శిగా బెలిదె రాంనారాయణ, కార్యదర్శులుగా వేల్పుల చంద్రప్రకాశ్, కొడగాని నర్సింగరావు, సహాయకార్యదర్శిగా ఉప్పుల ఉమేశ్, కోశాధికారిగా పాము శ్రీధర్, కార్యవర్గ సభ్యులుగా పెండెం ప్రభాకర్, చిర్ర రాజు, బిట్ల వేణు ఉన్నారు.

ఏఓ దివ్యను సన్మానిస్తున్న డీలర్లు

అధిక సాంధ్రత పత్తి సాగుతో మేలు

జఫర్‌గఢ్, అక్టోబర్ 19: అధిక సాంద్రత పత్తి సాగుతో రైతుకు దిగుబడి పెరిగి మేలు జరుగుతుందని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బి.అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని రఘునాథపల్లిలో జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో కేంద్రీయ పత్తి పరిశోధన సంస్థ ప్రాజెక్ట్‌లో అధిక సాంద్రత పత్తిసాగు క్షేత్ర దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. రైతు బొమ్మినేని పాపిరెడ్డి సాగు చేసిన పత్తి పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పలు సీడ్స్ ప్రతినిధులు మురళీమోహన్, కాజిరెడ్డి, సంపత్, అభ్యుదయ రైతులు క్రిష్ణారెడ్డి, పాపిరెడ్డి, సోమిరెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడండి

నర్మెట, అక్టోబర్ 19: విద్యుత్‌ను పొదుపు వాడాలని వెల్దండ లైన్ ఇన్‌స్పెక్టర్ బాలు అన్నారు. మండలంలోని వెల్దండ హైస్కూల్‌లో విద్యార్థులకు విద్యుత్ పొదుపు వాడకం, ప్రమాద రహిత సమాజంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఎంఈవో ఐలయ్య, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, శ్యాముల్ ఆనంద్, విజయ, తిరుమల్‌రెడ్డి, లైన్‌మెన్ వెంకటయ్య, రాజేందర్, మోహన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం ఏకపక్ష వైఖరిపై నిరసన

ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

జఫర్‌గఢ్, అక్టోబర్ 19 : ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏకపక్ష నిర్ణయాలతో పాత కాంగ్రెస్ శ్రేణులను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ ఆ పార్టీ నాయకులు శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని గాంధీసెంటర్‌లో దీక్ష చేపట్టారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ పట్టపూరి సదయ్య గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాత కాంగ్రెస్ శ్రేణులను పట్టించుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలస వచ్చిన నాయకులకే ఇందిరమ్మ కమిటీల్లో, స్టేషన్ ఘన్‌పూర్ మార్కెట్ కమిటీల్లో చోటు కల్పించారని ఆరోపించారు. పార్టీనే నమ్ముకుని దశాబ్దాలుగా జెండాలు మోస్తున్న నిజమైన కాంగ్రెస్ వాదులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అణిచివేస్తున్నారని వివరించారు. ఇప్పటికైనా అధిష్టానం స్పందించి ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలన్నారు. కాంగ్రెస్ శ్రేణులు, నాయకులతో కలిసి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. లేకుంటే కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిరసన దీక్షలను కొనసాగిస్తామని సదయ్య గౌడ్ తెలిపారు. నాయకులు కైరిక మల్లయ్య, శరత్ బాబు, రాజ్‌కుమార్, భిక్షపతి, రాజు, యాదగిరి, తిరుపతి, భాస్కర్, బాబు, ఎల్లయ్య పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో దీక్ష చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

25న జీడికల్ హుండీ లెక్కింపు

లింగాలఘనపురం, అక్టోబర్ 19: మండలంలోని జీడికల్ శ్రీరామచంద్రస్వామి ఆలయంలో హుండీని ఈ నెల 25న లెక్కించనున్నట్లు ఈవో వంశీ శనివారం తెలిపారు. నవంబర్ 14 నుంచి 27 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25న ఆయా పనుల కోసం కొటేషన్స్ కోరుతున్నట్లు తెలిపారు. ఈనెల 25న లడ్డూ, పులిహోర విక్రయాలకు టెండర్లను ఆహ్వానిస్తున్నామని, టెండర్లలో పాల్గొనే వారు రూ.50వేలు డిపాజిట్ చేయాలని సూచించారు. ఆలయానికి చెందిన 600 గజాల స్థలానికి లీజు వేలంలో పాల్గొనే వారు రూ.50వేలు డిపాజిట్ చేయాలని వివరించారు. పూజారులు భార్గవాచార్యులు, మురళీధరాచార్యులు, సిబ్బంది భరత్‌కుమార్, మల్లేశ్, శంకర్ పాల్గొన్నారు.

జనగామలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని ఏబీవీపీ విద్యార్థుల డిమాండ్

జనగామ, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ) : పెండింగ్ ఫీజ